

గుజ్జుల సుబ్బారెడ్డి కి నివాళి అర్పించిన మాజి ఎమ్మెల్యే అన్నా

2లో

RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844
అక్టోబర్ : 18 శుక్రవారం సంపుటి : 28 సంచిక : 248

# తెలుగుదేశం పార్టీతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యం

- ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి



అగ్ని న్యూస్, పొదిలి (అక్టోబర్ 17): తెలుగు దేశం పార్టీ ప్రభుత్వం తోనే గ్రామాభివృద్ధి సాధ్యం అవుతుంది అని మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి అన్నారు.గురువారం ఆయన పొదిలి మండలంలోని కొండాయపాలెం, కుంచేపల్లి, ఈగలపాడు గ్రామాల్లో పల్లె పండుగ పంచాయతీ వారోత్సవాల కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలు సిసి రోడ్లకు భూమి పూజ చేసి శంకుస్థాపన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం 2లో

# సగిలేరు ను పరిశీలించిన సబ్ కలెక్టర్ త్రివినాగ్



అగ్ని న్యూస్,మార్కాపురం (అక్టోబర్ 17): బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో ప్రస్తుతం గిద్దలూరులో వర్షాలు కురుస్తున్నాయి. జిల్లాలో ఫ్లాష్ ఫ్లాడ్ హెచ్చరికలు జారీ చేసిన నేపథ్యంలో గురువారం మార్కాపురం సబ్ కలెక్టర్ సహధిత్ వెంకట త్రివినాగ్ గిద్దలూరులోని సగిలేరు వాగు పరివాహ ప్రాంతాలను పరిశీలించారు. సగిలేరు వాగుకు సంబంధించి పూర్తి వివరాలను గిద్దలూరు ఎమ్మార్వో ఆంజనేయ రెడ్డి, సబ్ కలెక్టర్ కు వివరించారు. లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తుఫాన్ వల్ల పరిస్థితులను ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండాలని సబ్ కలెక్టర్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విఆర్ఓ వైపి రంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వంతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యం

- మండల టీడీపీ అధ్యక్షులు జవ్వాజ

అగ్ని న్యూస్,మార్కాపురం (అక్టోబర్ 17): మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి ఆదేశాల మేరకు మండలంలోని దరిమడుగు గ్రామంలో మండల పార్టీ అధ్యక్షులు జవ్వాజి రామానుజుల రెడ్డి ఆధ్వర్యంలో పల్లె పండుగ వారోత్సవాలను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా గురువారం 20 లక్షలతో నిర్మించనున్న సిమెంట్ రోడ్డు కు ఎంపీడీవో శ్రీనివాస్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా జవ్వాజి రామానుజుల రెడ్డి మాట్లాడుతూ మండల స్థాయిలో ప్రతి గ్రామంలో



2లో

# పల్లె దారులకు మహర్దశ



- రూ. 40 లక్షలతో నిర్మించనున్న రోడ్లకు శంకుస్థాపన చేసిన ఎరిక్షన్ బాబు

అగ్ని న్యూస్,యర్రగొండపాలెం (అక్టోబర్ 17): ఎన్డీఏ కూటమి ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి కట్టుబడి ఉందని, పల్లె దారులకు మహర్దశ ప్రారంభమైంది అని టీడీపీ నియోజకవర్గ ఇన్చార్జి గూడూరి ఎరిక్షన్ బాబు అన్నారు. పల్లె పండుగ పంచాయతీ వారోత్సవాలలో భాగంగా గురువారం మండలం లోని నరసాయపాలెం 2లో

RK అగ్ని న్యూస్ The Power Of Truth
18 శుక్రవారం , అక్టోబర్ 2024

## గుజ్జుల సుబ్బారెడ్డి కి నివాళి అర్పించిన మాజి ఎమ్మెల్యే అన్నా

**మొదటి పేజి తరువాయి**

అగ్ని న్యూస్,పొదిలి (అక్టోబర్ 17): మండలం లోని వేలూరు గ్రామంలో మాజీ సొసైటీ ప్రెసిడెంట్ గుజ్జుల సుబ్బారెడ్డి మృతిచెందగా విషయం తెలుసుకున్న మాజి శాసనసభ్యులు,మార్కాపురం వైసీపీ సమన్వయ కర్త అన్నా రాంబాబు గుజ్జుల సుబ్బారెడ్డి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అన్నా వెంట మండల నాయకులు సాయి రాజేశ్వరరావు తదితరులు ఉన్నారు.

## తెలుగుదేశం పార్టీతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యం

**మొదటి పేజి తరువాయి**

ఆయన మాట్లాడుతూ 2014 –19 సంవత్సరములో తెలుగుదేశంప్రభుత్వ హయాంలో 85 కిలో మీటర్ల మేర నియోజకవర్గం లో సీసీ రోడ్లను పూర్తి చేశామని, గత వైసిపి ప్రభుత్వ హయాంలో ఏడు కిలో మీటర్ల మేర మాత్రమే సిసి రోడ్లు వేసి గ్రామాల అభివృద్ధి మరిచారని అన్నారు. వచ్చే ఐదేళ్లలో మిగిలి ఉన్న 90 కిలో మీటర్ల సీసీ రోడ్లను పూర్తి చేస్తామని అన్నారు. వచ్చే ఐదేళ్లలో ప్రతి గ్రామంలో సంపూర్ణంగా సిసి రోడ్లు, డ్రైనేజ్ కాలువలు నిర్మిస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు. కొండాయపాలెం గ్రామంలో రైతు కూలీలను పలకరించి వారి యోగక్షేమాలను విచారించారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు, తెలుగుదేశం నాయకులు, తెలుగుదేశం కార్యకర్తలు పాల్గొన్నారు.

## పల్లె దారులకు మహర్దశ

**మొదటి పేజి తరువాయి**


గ్రామంలో రూ.20 లక్షలు, చిన్న బోయలపల్లి గ్రామంలో రూ. 20 లక్షల రూపాయలతో నిర్మించనున్న సీసీ రోడ్డుల పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా గ్రామ స్థాయిలో తీసుకున్న తీర్మానాల తో ఈ పనులను ప్రారంభించినట్లు ఎరిక్షన్ బాబు తెలిపారు. రాబోయే రోజులలోనియోజకవర్గంలో మరిన్ని రోడ్లను వేసి ప్రజల సౌకర్యార్థం రోడ్ల సమస్య లేకుండా చేస్తామని ఎరిక్షన్ బాబు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బీజేపీ ఇంచార్జ్ ఎనుముల నాగేశ్వరరావు, మండల టీడీపీ అధ్యక్షులు చేకూరి సుబ్బారావు, ప్రభుత్వ అధికారులు, టీడీపీ కూటమి నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వంతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యం

**మొదటి పేజి తరువాయి**

సిసి రోడ్లు నిర్మిస్తున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వంలో ఎక్కడ రోడ్లు వేసిన పరిస్థితి లేదని సిమెంట్ రోడ్డు నిర్మాణం జరగాలంటే కూటమి ప్రభుత్వంతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమని తెలిపారు.ఈ కార్యక్రమంలో అధికారులు డి ఎల్ పి ఓ వై. భాగ్యవతి, పంచాయతీ రాజ్ ఏఈ మోహన్ రాజా ,ఏ పీ ఓ జీవరత్నం, జే ఈ సుభద్ర, ఫీల్డ్ అసిస్టెంట్ మల్లికార్జున రెడ్డి, గ్రామ సర్పంచ్ గౌతమి గోపాల్ రెడ్డి , ఎంపీటీసీ పేతురు, జార్జి కాలేజ్ రామానుజుల రెడ్డి ,ముదిరెడ్డి అశోక్ రెడ్డి,తురక వెంకటేశ్వర్లు, గ్రామ టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నూతన ఎంపీడీవో ను కలిసిన సర్పంచ్ మట్టం



అగ్ని న్యూస్,మార్కాపురం (అక్టోబర్ 17): మండల నూతన ఎంపీడీవో గా బాధ్యతలు చేపట్టిన బి శ్రీనివాస్ ని, కే కొత్తపల్లి సర్పంచ్ మట్టం వెంకటేశ్వర్లు గురువారం మర్యాదపూర్వకంగా కలిసి దుశ్శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం గ్రామంలో పలు సమస్యలను ఎంపీడీవో దృష్టికి తీసుకెళ్లారు.



## గ్రంథాలయంలో వాల్మీకి జయంతి

అగ్ని న్యూస్,గిద్దలూరు (అక్టోబర్. 17):స్థానిక శాఖా గ్రంథాలయం నందు గురువారం వాల్మీకి జయంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రంథపాలకురాలు ఎన్ యం.ప్రసన్నకుమారి వాల్మీకి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళి అర్పించారు.ఆమె మాట్లాడుతు వాల్మీకి అసలు పేరు రత్నాకరుడని, ఆయన ప్రారంభంలో దొంగగా జీవనాన్ని కొనసాగించేవాడని అన్నారు. కుటుంబాన్ని పోషించేందుకు రత్నాకరుడు అడవి దారుల్లో ప్రయాణికులను దోపిడీ చేసేవాడని ఒక రోజు నారద మహర్షి ఆయనకు ఎదురయ్యారు. నారదుడు రత్నాకరుడితో సంభాషించి, అతని దోపిడీకి కుటుంబం ఎందుకు ఒప్పుకుంటుందో తెలుసుకోవాలని రత్నాకరుడు తన కుటుంబాన్ని ప్రశ్నించగా, వారు రత్నాకరుడి పాపాలకు బాధ్యత వహించ బోమని చెప్పారు. ఈ నిజం తెలుసుకున్న రత్నాకరుడు బాధపడి మార్పు చేసుకునేందుకు ప్రయత్నించాడు. నారదుడి సలహా ప్రకారం, రత్నాకరుడు ధ్యానంలో రామ అనే మంత్రాన్ని జపించడం ప్రారంభించాడు. దీని ప్రభావంతో చాలా కాలం తపస్సు చేసిన రత్నాకరుడు వాల్మీకం (తెట్టటి పురుగులు) కప్పినట్లు మారిపోయాడు, అందుకే ఆయన వాల్మీకి అనే పేరు పొందారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రూ. 15 లక్షలతో సిసి రోడ్డు కు శంకుస్థాపన



అగ్ని న్యూస్,మార్కాపురం (అక్టోబర్ 17): మండలం లోని వేములకోట గ్రామ పంచాయతీలోని జంకె రామిరెడ్డి కాలనీ లో మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి ఆదేశాల మేరకు గురువారం పల్లె పండుగ కార్యక్రమ నిర్వహించారు.ఈ సందర్భంగా సిమెంట్ రోడ్లకు శంకుస్థాపన చేయడం జరిగింది.రోడ్ల నిర్మాణానికి 15 లక్షల రూపాయలు కేంద్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కార్యదర్శి పెద్దిరాజు,సచివాలయం సిబ్బంది గుంజే గురవయ్య, ఎంపిటిసి సంధ్యాల వీరయ్య, చాబోలు పెద్దక్క ,జంకె రమణారెడ్డి ,క్రర నర్సిరెడ్డి, చాగంటి సుబ్బారెడ్డి, గోగు వెంకటేశ్వర్లు, చేకూరి అంకాలు, జూపల్లి హనుమయ్య ,జగనాదం, రామారావు,పంబా శీను, సుబ్బరాయుడు, ధనరాజు, శ్రీను, కోటిరెడ్డి, గోగు నాగరాజు, బాల రంగయ్య, వెంకటరాజు పెద్ద అంకయ్య కనిగిరి. అల్లూరయ్య వెంకటయ్య , ఆంజనేయులు, మస్తాన్ వెంకట రాముడు తెలుగుదేశం కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## ఘనంగా వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు




అగ్ని న్యూస్, పెద్ద దోర్నాల (అక్టోబర్ 17): మండల కేంద్రం దోర్నాల నటరాజ్ సెంటర్లో వాల్మీకి జయంతి సందర్భంగా వాల్మీకి విగ్రహానికి పూలమాలలతో ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా వాల్మీకి సంఘ నాయకులు భోగ్యం పుల్లయ్య మాట్లాడుతూ వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చాలని అలాగే ఆంధ్రప్రదేశ్ లో ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న వాల్మీకులు ఎస్టీలుగా ఉన్నారని చెప్పారు. మైదానం ప్రాంతాల్లో ఉన్న వాల్మీకులు బిసి.ఏ జాబితాలో ఉన్నారని, ప్రాంతీయ విభేదాలు తొలగించి అన్ని జిల్లాలలో ఉన్న వాల్మీకులను ఎస్టీలుగా చేర్చాలని డిమాండ్ చేశారు. వాల్మీకులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని 100 కోట్ల నిధులతో మంజూరు చేయాలని వాల్మీకులకు కార్పొరేషన్ ద్వారా రుణాలు ఇవ్వాలని కోరారు.అలాగే 2017 డిసెంబర్ ఇప్పుడున్న రాష్ట్ర ముఖ్యమంత్రి అన్ని జిల్లాల సర్వే చేసి సత్య పాల్ కమిటీ నివేదికన రాష్ట్ర క్యాబినెట్ లో ఆమోదముద్ర చేయించినారని, ఫైల్ ఢిల్లీకి పంపించారని త్వరగా వచ్చే పార్లమెంట్లో ఆమోద ముద్ర వేయించాలని ముఖ్యమంత్రి చొరవ తీసుకోవాలని కోరారు.వాల్మీకి జయంతి అధికారికంగా సెలవు దినముగా ప్రకటించాలని కోరారు. అనంతరం తీర్థ ప్రసాదాలు భక్తులకు పంచిపెట్టారు.ఈ కార్యక్రమంలో ఎస్సై వి మహేష్, ఆర్ఐ మండ్ల ప్రసాద్, డాక్టర్ అరుణ్ కుమార్, టిడిపి కన్వీనర్ ఏరువా మల్లికార్జున రెడ్డి, బట్టు సుధాకర్ రెడ్డి, వాల్మీకి సంఘం నాయకులు భోగ్యం పుల్లయ్య, కన్నెగంటి శీను, మండ్ల రమణయ్య, మండ్ల వెంకటరంగయ్య స్వామి, మీనిగా కాశరాములు, తోకల వెంకటేశ్వర్లు, భోగ్యం.వెంకటేశ్వర్లు వాల్మీకి నాయకులు, అభిమానులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో వాల్మీకి మహర్షి జయంతి



అగ్ని న్యూస్,మార్కాపురం (అక్టోబర్ 17): వాల్మీకి మహర్షి జయంతి సందర్భంగా మార్కాపురం భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో తర్లుపాడు రోడ్డులోని కరెంటు ఆఫీస్ వద్ద వాల్మీకి మహర్షి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా జయంతి ఉత్సవాలు నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచానికే రామాయణ గ్రంథాన్ని లిఖించి అందించిన వాల్మీకి మహర్షికి మనమందరం కూడా రుణపడి ఉన్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నియోజకవర్గ ఇన్చార్జి పివి కృష్ణారావు, ఏమి సుబ్బా రావు, మద్దెల లక్ష్మి, మిరియాల శ్రీనివాస స రావు, మిరియాల వాసవి ప్రియ, కే నాసరయ్య, బొగెం వెంకటేశ్వర్లు లు పాల్గొన్నారు.

## నీట మునిగిన పంటలను పరిశీలించిన ఏ డి ఏ డి బాలాజీ నాయక్



అగ్ని న్యూస్,తర్లుపాడు (అక్టోబర్ 17): మండలంలోని సీతా నాగులవరం, గోరుగుంతలపాడు గ్రామాల నందు ప్రత్తి, మిరప పంటను మార్కాపురం వ్యవసాయ సహాయ సంచాలకులు బాలాజీ నాయక్ తర్లుపాడు వ్యవసాయ అధికారి వెంకటేశ్వర్లు లు పరిశీలించారు.ఈ సందర్భంగా వ్యవసాయ సహాయ సంచాలకులు బాలాజీ నాయక్ మాట్లాడుతూ వర్షం పూర్తిగా వెళ్ళిన తర్వాత పొలం నుండి నీరు తీసివేసి,మొన్నటి వరకు వర్షాలు లేక పైరు బెట్ట కు గురి కావడం జరిగిందని, పెరుగుదల తక్కువగా ఉంటుంది కాబట్టి అన్ని పంటలలో ఎకరానికి 50 కిలోల యూరియాను, 25 కిలోల పొటాష్ ఎరువులను వేయాలన్నారు. అలా వీలుకాని పక్షంలో మల్టీ-కె ను పైరు పై పిచికారి చేసినట్లయితే పోషకాలు అంది పంట త్వరగా కోలుకుంటుందన్నారు.ఈ వర్షాలకు పరిపక్వత రాని రెండు నుంచి మూడు కాయలు లేదా పూతకానీ రాలిపోయే అవకాశం ఉందన్నారు.దీని నివారణకు ప్లానోఫిక్స్ 2 మీ.లీ 10 లీటర్ల నీటికి కలిపి పిచికారి చేసినట్లయితే కొత్త పూత వస్తుందని సూచించారు. ఉద్యాన శాఖ అధికారి రమేష్ మాట్లాడుతూ మిరప పంట నందు నీరు తీసిన తర్వాత 60 కేజీల యూరియాకు 30 కేజీల మ్యురేట్ ఆఫ్ పొటాష్ వేసుకోవాలని, తేమ ఎక్కువగా ఉంటుంది కాబట్టి పొటాషియం నైట్రేట్ 1% ద్రావణాన్ని గ్రాముల లీటర్ నీటికి పది రోజుల వ్యవధితో పైరుపై రెండు సార్లు పిచికారి చేసుకోవాలి అని తెలిపారు.ఈ కార్యక్రమం లో విఎఎ లు పూర్ణ శంకర్, బాబు, రైతులు పాల్గొన్నారు.

## బిసి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో వాల్మీకి జయంతి




అగ్ని న్యూస్,యర్రగొండపాలెం(అక్టోబర్ 17): పట్టణంలో ఆర్ అండ్ బి బంగ్లా నందు వాల్మీకి జయంతి ఉత్సవ కార్యక్రమం బీసీ సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు వాల్మీకి నాయకులు మండ్ల సుబ్బయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డిప్యూటీ ఎమ్మార్వో నలగాటి మల్లికార్జున నాయుడు, బీసీ స్కూల్ హెడ్మాస్టర్ జిడ్డు వెంకటేశ్వర్లు, ముస్లిం మైనార్టీ నాయకుడు షేక్ ఇస్మాయిల్, కమ్యూనిస్టు పార్టీ నాయకులు చెన్నయ్య, బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎడవల్లి రామయ్య, బీసీ సంఘం నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి డాక్టర్ బట్ట పోతుల వెంకటేశ్వర్లు, అధికార ప్రతినిధి ముటుకూరి వెంకటేశ్వర్లు, బీసీ నాయకులు మిక్కిలి శ్రీనివాస్,చల్లా బ్రహ్మయ్య, శిఖరం సుబ్బారావు, మూడమంచు బాలయ్య, కోట్ల వెంకటేశ్వర్లు, బీసీ నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేశారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## ఎంపీడీఓ గా బాధ్యతలు చేపట్టిన యం కె చక్రపాణి ప్రసాద్



అగ్ని న్యూస్,తర్లుపాడు (అక్టోబర్ 17): మండల ఎంపీడీఓ గా చక్రపాణి ప్రసాద్ గురువారం బాధ్యతలు చేపట్టారు. గతంలో గుంటూరు జిల్లాలో బాధ్యతలు నిర్వహించి, బదిలీ పై తర్లుపాడు ఎంపీడీఓ గా వచ్చి గురువారం బాధ్యతలు చేపట్టారు. ఎంపీడిఓ గా బాధ్యతలు చేపట్టిన యం కె చక్రపాణి ప్రసాద్ కు శాలువా, పుష్ప గుచ్చాలతో ఎంపీడీఓ కార్యాలయ సిబ్బంది ఈఓపిఆర్డీ టి సుకుమార్, సీనియర్ అసిస్టెంట్ కోటేశ్వరరెడ్డి, జూనియర్ అసిస్టెంట్, ఏపీఓ కొండయ్య, టైపిస్ట్ రమణారెడ్డి, జూనియర్ అసిస్టెంట్ రాజశేఖర్ రెడ్డి, యన్ ఆర్ జి ఎస్ సిబ్బంది శాలువాతో పుష్పగుచ్ఛం తో సాదర స్వాగతము పలికారు.

## కోటగడ్డ వీధిలో రోడ్డెక్కిన మురుగు నీరు




అగ్ని న్యూస్,గిద్దలూరు (అక్టోబర్ 17): పట్టణంలో గత నాలుగు రోజుల నుంచివర్షాలు కురుస్తున్నాయి. వర్షాల వల్ల మురుగునీరు మొత్తం రోడ్లపైకి చేరింది.కోటగడ్డ వీధిలో మురుగునీరు చేరిన అనంతరం బురద రోడ్డుపై అలానే పేరుకుపోయింది.దీని వలన ఆ ప్రాంత ప్రజలు తీవ్రమైన ఇబ్బందులకు గురవుతున్నారు. ఇప్పటికైనా సంబంధించిన అధికారులు వెంటనే స్పందించి బురదను తొలగించి ఆ ప్రాంతంలో పారిశుద్ధ్య పనులు చేయవలసిందిగా ప్రజలు కోరుతున్నారు.

## ఆరవీటి కోట, గంగంపల్లి గ్రామాల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమం




అగ్ని న్యూస్, గిద్దలూరు (అక్టోబర్ 17): మండలంలోని ఆరవీటికోట,గంగంపల్లి గ్రామాలలో మండల వ్యవసాయ అధికారి షేక్. అబ్దుల్ రఫీక్ ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముందుగా గ్రామంలో సాగు చేసిన ప్రధాన పంటలను సందర్శించడం జరిగింది. ప్రస్తుతం రెండు, మూడు రోజుల నుంచి ఎడతెరపి లేకుండా వర్షాలు కురుస్తుండడం వలన తగ్గునున్న పొలాలలో నీళ్లు నిలబడడం జరుగుతుందని కాబట్టి వెంటనే నిలబడినటువంటి నీరును బయటికి పంపవలెనని తెలిపారు. భూమిలో అధిక తేమ ఉండటం వలన మొక్కలు వేర్ల ద్వారా పోషకాలు తీసుకోలేవని కాబట్టి పై పాటుగా 19-19-19 లేదా 13-0-45 ఎకరాకు రెండు కేజీలు పిచికారి చేయవలెనని తెలిపారు. అలాగే ప్రస్తుతం కంది పంట కళ్ళే దశలో ఉందని శనగపచ్చ పురుగు, మరూక మచ్చల పురుగు గుడ్లు పెట్టకుండా వేప నూనె 5 మీ. లీ లీటర్ నీటి కలిపి పిచికారి చేయవలెనని తెలిపారు. అనంతరం గ్రామసభ నిర్వహించడం జరిగింది.ఈ సభలో మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ రబీ సీజన్ కు సంబంధించి 25% రాయితీపైన పప్పు శనగ విత్తనాలు ఇస్తున్నట్లు తెలిపారు. కావాల్సినటువంటి రైతులు రైతు సేవ కేంద్రానికి వెళ్లి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు. అనంతరం వ్యవసాయ శాఖ ద్వారా అమలవుతున్న వివిధ రకాల పథకాలు గురించి రైతులకు వివరించడం జరిగింది. అనంతరం ఆంధ్రప్రదేశ్ మైక్రో ఇరిగేషన్ ఏరియా ఆఫీసర్ యన్. మోహన్ కృష్ణ మాట్లాడుతూ 90 % రాయితీపై చిన్న సన్న కారు రైతులకు డ్రిప్పు, 55% రాయితీపైన స్ప్రింకలర్స్ అందిస్తున్నట్లు తెలిపారు. కావాల్సిన రైతులు రైతు సేవ కేంద్రం నందు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు.పశుసంవర్ధక శాఖ అసిస్టెంట్ వాసం. ప్రీతి మాట్లాడుతూ పాడిలోని సమస్యలను అధిగమించి ఎక్కువ లాభాలు ఏవిధంగా పొందాలో రైతులకు వివరించారు.పశు సంవర్ధక శాఖ నుండి అమలవుతున్నటువంటి వివిధ పథకాలను గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి బి. సంపత్ కుమార్, గ్రామ వ్యవసాయ సహాయకులు ఎన్. మధు శంకర్, పి. శ్రీలక్ష్మి గ్రామంలోని రైతులు పాల్గొన్నారు.



## ప్రతి వ్యక్తి ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

- అర్బన్ సీఐ సురేష్

అగ్ని న్యూస్,గిద్దలూరు (అక్టోబర్ 17): పట్టణం లోని రాచర్ల గేట్ సెంటర్ వద్ద రోజురోజుకు పెరుగుతున్న ట్రాఫిక్ సమస్య వల్ల ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు గురవుతున్నారు.ట్రాఫిక్ సమస్యను దృష్టిలో పెట్టుకొని భారీకేడ్లను ఏర్పాటు చేసి స్వయంగా అర్బన్ సిఐ సురేష్ ట్రాఫిక్ నియంత్రణ చేస్తున్నారు. ప్రజలు వాహన దారులు ప్రతి ఒక్కరూ ఖచ్చితంగా ట్రాఫిక్ నియమ నిబంధనలను పాటిస్తూ తమకు సహకరించాలని సి ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

# ఎంపిడిఓ గా బాధ్యతలు స్వీకరించిన బి.శ్రీనివాసులు





## - ఘన స్వాగతం పలికిన కార్యాలయ ఉద్యోగులు

అగ్ని న్యూస్,మార్కాపురం (అక్టోబర్ 17): మార్కాపురం ఎంపీడీవో గా బోగాని శ్రీనివాసులు గురువారం బాధ్యతలు స్వీకరించారు. మార్కాపురం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఈవోపీఆర్ అండ్ ఆర్డిగా బదిలీపై తూర్పుగోదావరి జిల్లా రామచంద్రాపురం కమిషనర్ గా పని చేయుచు అక్కడ నుండి వచ్చి పూర్తి అదనపు బాధ్యతలతో మండల పరిషత్ అభివృద్ధి అధికారిగ ఎంపీడీవో గా బాధ్యతలు చేపట్టారు. వీరు గతంలో  ఫారిన్ సర్వీస్ పై చీమకుర్తి, అద్దంకి, వినుకొండ, రామచంద్రాపురం, తూర్పుగోదావరి జిల్లాలలో మునిసిపల్ కమిషనర్ గా పనిచేసియున్నారు. ఇప్పుడు వీరి మాతృ శాఖ అయిన పంచాయతీరాజ్ కు బదిలీ అయి మార్కాపురం ఎంపీడీవో గా చార్జి తీసుకున్నారు. వీరిని మర్యాద పూర్వకంగా వారి కార్యాలయం సిబ్బంది సీనియర్ అసిస్టెంట్ ఏపీ ఎన్జీవో అసోసియేషన్ సెక్రెటరీ శ్రీనివాస్, జూనియర్ అసిస్టెంట్ రామసుబ్బారెడ్డి, టైపిస్టు రెహమాన్ పరిపాలనాధికారి, మండల స్పెషల్ ఆఫీసర్ ఇన్చార్జి ఎంపీడీవో వై భాగ్యవతిపంచాయతీరాజ్ అసిస్టెంట్ ఇంజనీర్ మోహన్ రాజా, మండలంలోని పంచాయతీ కార్యదర్శులు, ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బంది, ఏపీవో జే ఈ సుభద్ర, టెక్నికల్ అసిస్టెంట్లు, కంప్యూటర్ ఆపరేటర్లు, పలువురు సర్పంచులు కలసి అభినందించారు.

# సి ఐ ని కలిసిన యం హెచ్ పి ఎస్ నాయకులు




అగ్ని న్యూస్,యర్రగొండపాలెం (అక్టోబర్ 17): మండల మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి నూతన కమిటీ ఏర్పాటు చేసిన సందర్భంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ సిహెచ్ ప్రభాకర్ ను, ఎస్ఐ పి. చౌడయ్య లను యం హెచ్ పి ఎస్ నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి  శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, ముస్లిం మైనార్టీలకు సంబంధించిన ఏమైనా సమస్యలు ఉన్నచో వాటిని మీ వద్దకు తీసుకు వచ్చిన ఎడల సానుకూలంగా పరిష్కరించమని మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి నియోజవర్గ అధ్యక్షులు డాక్టర్ షేక్ ఇస్మాయిల్ కోరారు.అలాగే ఈనెల 20 వ తారీఖున యర్రగొండపాలెం పట్టణ ముస్లిం షాది ఖానా లో జరగబోయే మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి, శాంతిరాం ఐ హాస్పిటల్ కర్నూల్ వారిచే జరగనున్న కార్యక్రమానికి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి పట్టణ అధ్యక్షులు షేక్ ఖాసిం,ముస్లిం మత పెద్దలు మౌలానా హిదాయతుల్లా, మౌలానా మహమ్మద్ హుస్సేన్, మౌలానా జుబేర్, ఆఫీజ్ మహమ్మద్ హనీఫ్,కమిటీ సభ్యులు షేక్ ఖలీల్, షేక్ బాషా, షేక్ ఖాసిం సాహెబ్, షేక్ సుభాని, షేక్ సత్తార్, షేక్ మన్సూర్,డి. మౌలాలి,డి. సైదులు, తదితరులు పాల్గొన్నారు.



## రోడ్డు ప్రమాదంలో టీడీపీ నాయకుడు మృతి





అగ్ని న్యూస్,మార్కాపురం(అక్టోబర్ 17): పట్టణంలోని ఎస్వీకేపి కళాశాల వద్ద బుధ వారం రాత్రి రెండు బైక్ లు ఢీకొన్నాయి. ఈ ప్రమాదం లో మార్కాపురం పట్టణం 35 వ బ్లాక్ కు చెందిన తెదేపా యువ నాయకుడు కూరపాటి రాజశేఖర్ (సామేల్) మృతి చెందాడు. సామేల్ మృతదేహాన్ని గురువారం ఉదయం టీడీపీ యువనేత కం దుల విష్ణున్ రెడ్డి సందర్శించి,ప్రమాద వివరాలను అడిగి తెలుసుకున్నారు. మృతు ని బంధువులకు ధైర్యం చెప్పి,సామేల్ కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటా నని భరోసా ఇచ్చారు. సామేల్ మృతి తో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరయ్యారు.

## తె దే పా ఆధ్వర్యంలో వాల్మీకి జయంతి వేడుకలు



అగ్ని న్యూస్,గిద్దలూరు (అక్టోబర్ 17): పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గురువారం వాల్మీకి జయంతి వేడుకలను  ఘనంగా నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ నాయకులు, వాల్మీకి సోదరులు వాల్మీకి మహర్షి చిత్ర పటాని కి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వాల్మీకి నాయకులు మాట్లాడుతూ యువగలంలో నారా లోకేష్ వాల్మీకి సోదరులను గుర్తించి అధికారంలోకి రాగానే వాల్మీకి జయంతిని రాష్ట్ర పండుగగా నిర్వహిస్తామని హామీ ఇచ్చిన మాట ప్రకారమే అధికారికంగా నేడు రాష్ట్ర వ్యాప్తంగా జయంతి వేడుకలు జరుపుకోవటం చాలా ఆనందంగా ఉందన్నారు. వాల్మీకి జయంతిని రాష్ట్ర పండుగ గా ప్రకటించిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, నా రా లోకేష్, ముత్తుముల అశోక్ రెడ్డి లకు గిద్దలూరు నియోజకవర్గ వాల్మీకి సోదరుల తరుపున ధన్యవాదములు తెలిపా రు. ఈ కార్యక్రమంలో పట్టణ టీడీపీ అధ్యక్షులు సయ్యద్ శహన్ షా వలి, వాల్మీకి నాయకులు నల్లబోతుల శ్రీనివాసులు, నల్లబోతుల అశ్విన్ కుమార్, మండ్ల రంగనాయకులు, ఆదినారాయణ, వెంకటేశ్వర్లు, ఎంవీ సాయి, పట్టణ కౌన్సిలర్ లోక్కు రమేష్,  గుర్రం దానియేలు, పందీటి రజిని బాబు, షేక్ అహమ్మద్ బాషా,  ఏలిశెట్టి వెంకటప్ప, నిమ్మకాయల శేఖర్, అబ్బు ఓబయ్య, మోడీగారి కృష్ణ, పల్లె పుల్లారెడ్డి, రాబర్ట్, మద్దిలేటి, సాగనబోయిన శ్రీనివాసులు, జిల్లెల్ల సంపత్ రెడ్డి, పసుపుల ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.




తక్కువ పెట్టుబడి.
ఎక్కువ భూమి..
అత్యధిక ఆదాయం...

V GROW DEVELOPERS
సిరి క్షేత్రం
ఎర్ర చందనం వ్యవసాయ భూములు

మన మార్కాపురం వాసులచే ప్రారంభించబడిన
మొట్ట మొదటి రెడ్ శాండిల్ వెంచర్స్ కంపెనీ

60 ఎకరాల విస్తీర్ణంలో

కేవలం 746/- కే గజం



సిరి క్షేత్రం
లో పెట్టుబడి తో..
మీ పిల్లల భవిష్యత్తు కు
బంగారు బాటలు వేయండి



మరింత సమాచారం కొరకు సంప్రదించండి
+91 9111 822 822

కంపెనీ డైరెక్టర్స్
మేడం సత్యనారాయణ
దాంతిరెడ్డి వెంకటరెడ్డి
జవ్వాజి సాయికృష్ణ

Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)